

బసవేశ్వరుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

బసవేశ్వరుడి మార్గం అనుసరణీయం : కలెక్టర్

జనగామ చౌరస్తా/పాలకుర్తి, ఏప్రిల్ 30 : సామాజిక తత్వవేత్త, గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా శ్రీ బసవేశ్వరుడు చూపిన మార్గం ప్రతిఒక్కరికీ అనుసరణీయ మని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో బసవేశ్వరుడి 892వ జయంతి వేడుకలను బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని మూఢాచారాలను పారద్రోలి, కుల, మత, వర్ణ రహిత నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహ నీయుడు బసవేశ్వరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధిశాఖ జిల్లా అధికారి రవీందర్, ఎస్సీడీడీ విక్రమ్, వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షుడు పక్కెర సిద్ధయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాలకుర్తి మండల కేంద్రం లోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో బసవేశ్వరుడి బసవేశ్వరుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కళాపీఠం గౌరవా ధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ మాట్లాడుతూ బసవ పురాణం రచించిన సోమనాథుడి జన్మస్థలంలో జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉంద న్నారు. పీఠం ఉపాధ్యక్షుడు మార్గం లక్ష్మీనారాయణ, ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, అర్చకుడు దేవగిరి లక్ష్మన్నశర్మ, దేవగిరి రమేశ్, ఓం ప్రకాశ్, దాసరి యాకయ్య, కూరపాటి సుదర్శన్, సింగ నాగరాజు, మధుసూదన్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై క్షేత్రస్థాయి పరిశీలన

బచ్చన్నపేట, ఏప్రిల్ 30 : మండలంలోని ఆలింపూర్ , లక్ష్మాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలను బుధవారం ఎంపీడీవో మల్లికా ర్జున్ తెలుసుకున్నారు. మంజూరు జాబితాలో ఉన్న వారి ఇళ్లకు వెళ్లి ఆధార్, రేషన్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం వివరాలను పరిశీలించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు కడితేనే బిల్లు మంజూరవుతుందన్నారు. 60 గజాల్లోనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ మురళి, మాజీ ఎంపీటీసీ ఎండీ మసూద్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పాకాల కర్ణాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గందమల్ల శ్రీనివాస్, పారు పల్లి పరమేశ్, నాయకులు నజీర్ పాల్గొన్నారు.

సంజీవకు శ్రీకాంతాచారి స్మారక అవార్డు

లింగాలఘనపురం, ఏప్రిల్ 30 : మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంజీవకు తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు లభించింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంక రమ్మ, దరువు అంజయ్య ఈ అవార్డును సంజీవకు అందించి సత్కరించారు. నింగి నేల–నేను సైతం సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. తనకు ఈ అరుదైన గౌరవం దక్కడం ఆనందంగా ఉందని గట్టగల్ల సంజీవ అన్నారు.

ఈజీఎస్ సిబ్బంది పెన్‌డౌన్

నర్మెట/కొడకండ్ల, ఏప్రిల్ 30: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈజీఎస్ సిబ్బంది బుధవారం పెన్‌డౌన్ చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో అరవింద్‌చౌదరికి వినతిపత్రం అందించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న తమకు పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఏలు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొడకండ్ల మండలంలోని ఉపాధిహామీ ఉద్యోగులు తమ సమస్యలపై అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరిగే కుమారస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

చిన యాదయ్య (ఫైల్)

దేవరుప్పుల, ఏప్రిల్ 30: మండలంలోని ధర్మాపురానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వంగాల చిన యాదయ్య(50) బుధవారం సాయంత్రం గుండెపోటులో మృతి చెందారు. సామగ్రి కోసం వాహనంపై దేవరుప్పులకు వెళ్లి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన కొందరు సీపీఆర్ చేసినా ఫలితం లేకుండాపోయిందని స్థానికు లు తెలిపారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మామ అయిన వంగాల చినయాదయ్య పార్టీ కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని పలువురు తెలిపారు. వంగాల చిన యాదయ్య మృ తి సమా చా రం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, నాయకులు గండిపల్లి యాకయ్య, కృష్ణమూర్తి సంతాపాన్ని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.

NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-337056

CHANGE OF NAME

★I, SYED SALEEM S/O LATE SYED MASHOOQ, R/o H.No.15-5-140/2/3, Papaiahpet, Warangal City & Dist. T.G., Have changed my name from SAYYAD SALEEM to SYED SALEEM My Father Name Changed From SAYYAD MASHOOK to SYED MASHOOQ for all Purposes.

NTW-17613

HOUSE FOR SALE

★ Kishanpura near Chaitanya Degree College Hanamkonda , Warangal Urban ground floor 2 BHK and 1 BHK with 2200 sq.ft , first & second floor slab laid 2200 sq.ft each floor and pent house 1030 sq.ft slab laid total square feets 7630 per square feet 4000 INR negotiable please contact +91-7382963363 STRICTLY NO BROKERS SERIOUS ENQUIRIES ONLY.

NTW-000

CHANGE OF NAME

★I, I, FARHAD SULTANA BEGUM W/o LATE SYED MASHOOQ, R/o H.No.15-5-140/2/3, Papaiahpet, Warangal City & Dist. T.G., Have changed my name from PARHAZ SULTHANA BEGAM to FARHAD SULTANA BEGUM for all Purposes.

NTW-17612

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

ప్రభుత్వ పాఠశాలల హవా..

నర్మెట : మండలంలో 122 మంది బాలురు, 246 మంది బాలికలు టెన్త్ పరీక్షలకు హాజరు కాగా వీరిలో 121 మంది బాలురు, 245 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థి అరె సాయి వంశీ 573 మార్కులతో మండల టాపర్‌గా, టీఎస్‌డబ్ల్యూర్ పాఠశాలకు చెందిన బీ శ్రావణి 571 మార్కులతో ద్వితీయ స్థానం సాధిం చారు. సెయింట్ ఆన్స్ విద్యార్థి రజనీకాంత్ 555 మార్కు లతో తృతీయ స్థానంలో నిలిచారు. నర్మెట, వెల్దండ, మచ్చు పహాడ్, అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీ ర్ణత సాధించినట్లు ఎంఈవో అయిలయ్య తెలిపారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలో మొత్తం 334 మంది పరీక్షల్లో పాల్గొనగా 332 మంది ఉత్తీర్ణులయ్యారు. మోడల్ స్కూల్‌లో చదువుతున్న నెల్లుట్లకు చెందిన నర్సింగ రిషిత 600 మార్కులకు 566 మార్కులతో మండల టాపర్‌గా నిలి చింది. కేజీబీవీలో చదువుతున్న రఘునాథపల్లి మండలం కన్నాయపల్లికి చెందిన బీ శ్రీకారుణ్య 565 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. మోడల్‌స్కూల్‌లో చదువుతున్న బండ్లగూడెంకు చెందిన చల్ల సంధ్య 563 మార్కులు సాధించింది. వీరిని ఎంఈవో విష్ణుమూర్తి, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల ప్రత్యేకాధికారులు సునీత, అన్నపూర్ణ అభినందించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 96 మందికి 95 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ భారతీదేవి తెలిపారు. బచ్చన్నపేటకు చెందిన బొలుగుల వైష్ణవి 546 మార్కులు సాధించింది. కేజీబీవీలో వందశాతం ఫలితాలు సాధించామని ప్రత్యేకాధికారి గీత చెప్పారు. మండ లంలోని 11 ప్రభుత్వ పాఠశాలలకుగాను తొమ్మిది పాఠశా లల్లో వందశాతం ఫలితాలు రావడంపై ఎంఈవో వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జడ్పీఎస్ఎస్ కొన్నె పాఠశాలలో సుప్రి యకు 544 మార్కులు, కట్కూర్ స్కూల్‌లో కావ్యకు 528, పడమటికేశ్వాపూర్ విద్యార్థి హర్షవర్ధన్‌కు 548 మార్కులు వచ్చాయి.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలో 405 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 398 మంది ఉత్తీర్ణత సాధిం చారు. ఖిలాషాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెంది న ఎస్ కిరణ్మయి 547 మార్కులు, అరూరి మానస 529 మార్కులు, మండెలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మీప్రియ 528 మార్కులు సాధించి మండల టాప ర్లుగా నిలిచారు.

దేవరుప్పలలో..

దేవరుప్పల : మండలంలో 361 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 355 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీవీబీకి చెందిన డీ కావ్యకు 507 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. చినమడూరు పాఠశాలకు చెందిన గడ్డం కేజియా 546 మార్కులు, కామారెడ్డిగూడెం పాఠశాలకు చెందిన మూఢ ఐశ్వర్య, ధర్మాపురం ఉన్నత పాఠశాలకు చెందిన వాంకుడోత్ దినేష్ 543 సాధించారు. బాలయేసు ఉన్నత పాఠశాల విద్యార్థి కొత్తోజు అర్జున్‌కు 578 మార్కులు, సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో సిద్ధార్థ 570 మార్కులు సాధించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలో మొత్తం 965 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 955 మంది ఉత్తీర్ణుల య్యారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 376 మంది బాలికలు, 330 మంది బాలురు పరీక్షలు రాయగా, వీరిలో 374 బాలి కలు, 324 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలకు చెందిన పత్తిపాక హసిని 575 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన షేక్ జైనాబ్‌574 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. జిల్లా పరి షత్ పాఠశాలల్లో స్టేషన్ ఘన్‌పూర్ జడ్పీ హైస్కూల్ (బాలిక ల)కు చెందిన కడమంచి అక్షర జిల్లాలో రెండో స్థానంలో నిలి చినట్లు హెచ్ఎం సపంత్ తెలిపారు. ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఎంఈవో కొమురయ్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు సెయింట్ మేరిస్ పాఠశాలకు చెందిన ఆర్.తేజస్విని 575 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలో 418 మంది పరీక్షలకు హాజరు కాగా 412 మంది ఉత్తీర్ణులయ్యారు. సోషల్ వెల్ఫేర్ గురు కుల బాలికల పాఠశాల విద్యార్థిని పీ హేమ 571 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. తమ్మడపల్లి(జీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిలువేరు మౌనశ్రీ 567 మార్కులు, హిమ్మత్‌నగర్ పాఠశాలలో ఎర్ర అర్చన 566 మార్కులు సాధించారు. జఫర్‌గఢ్, తిడుగు, మోడల్ స్కూల్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, తమ్మడపల్లి(జీ), పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎంలు తెలిపారు. తమ్మడపల్లి(జీ) పాఠశాలలో 16 మంది విద్యార్థు లకుగాను 12 మంది 500 మార్కులకు పైగా సాధించడంపై హెచ్ఎం సీతారామయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని మాదాసి తరుణి 573 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలి చింది. కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థిని తోట శ్రీనిధి 573 మార్కులు సాధించింది. చెన్నూరు మహర్షి విద్యా మందిర్‌కు చెందిన ఏ లక్ష్మీ ప్రణతికి 571, సిద్ధార్థ విద్యా నిల యంలో ఈగ నందీశ్ 557, ప్రగతి విద్యాలయం నుంచి రజిత 558 మార్కులు సాధించారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే స్కూల్‌లో 74 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణత సాధిం చారు. ఎం వైష్ణవి 575 మార్కులు, మన్విత 575, ఎన్ సమ్యుక్త 566 మార్కులు సాధించారు. గురుకుల పాఠశా లలో నాగవైష్ణవి 583 మార్కులు, జే శ్రీజ 579, మోక్షజ్ఞ 579 మార్కులు సాధించారు. 570కి పైగా మార్కులు సాధిం చిన వారు 14 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ తమ్మిదిలీప్ కుమార్ తెలిపారు.

'పది' ఫలితాల్లో జనగామకు మూడో స్థానం

- రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన జిల్లా
- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాల్లో మెరుగైన ఉత్తీర్ణత

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం సాధించింది. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 6,234 మంది పరీక్షకు హాజరుకాగా, 6,160 మంది పాస్ అయ్యారు. 98.81 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉత్తీర్ణులైన బాలుర సంఖ్య 2,948 కాగా, బాలికల సంఖ్య 3,212 కలిపి మొత్తంగా 6,160 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చి నట్లు డీఈవో ఎం రమేశ్ తెలిపారు. ఈ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హాజరై ఉత్తీర్ణులు కావాలని పేర్కొ న్నారు. మరోవైపు జిల్లాలోని అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఆశ్రమ, 5 బీసీ వెల్ఫేర్, 8 కేజీబీవీ, 3 మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్, 2 మినీ రెసిడెన్షియల్స్, 2 సోషల్ వెల్ఫేర్, టైబల్ వెల్ఫేర్, 73 జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు 31 ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తంగా 127 పాఠ శాలలు వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలి పారు. జిల్లా పరిషత్ పాఠశాల విభాగంలో జనగామ పట్ట ణంలోని ధర్మకంచ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని అవ దూత వీక్షిత 575 మార్కులతో జిల్లా టాపర్‌గా, స్టేషన్ ఘన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ద్వితీయ స్థానంలో నిలి చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో కొడకండ్ల టీజీఆ ర్ఎస్ విద్యార్థిని బోయిని నాగ వైష్ణవి 583 మార్కులతో జిల్లా టాపర్‌గా, ద్వితీయ స్థానంలో కొడకండ్ల మాడల్ స్కూల్ విద్యార్థిని జనగామ శ్రీజ 581 మార్కులతో విజయ కేతనం ఎగురేశారు. గతేడాది పదో తరగతి ఫలి తాల్లో రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం పొందిన జనగామ జిల్లా తాజాగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రత్యేక చొరవతో రాష్ట్ర స్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లాలో పదో తరగతి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడా నికి, ముఖ్యంగా చదువులో వెనుకబడి ఉన్న సీ, డీ కేటగిరీ లకు చెందిన విద్యార్థులు పాస్ అయ్యే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా నిరంతరం పర్యవేక్షణ చేయడంతో పాటు సమీక్ష సమావే శాలు నిర్వహించారు. ప్రస్తుతం ఇవి సత్ఫలితాలిచ్చాయి. అంతేగాకుండా పదో తరగతి వార్షిక పరీక్ష సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండడా నికి, వారిలో మనోధైర్యం నింపడంతో పాటు ప్రణాళి కబద్ధంగా పరీక్షలకు సంసిద్ధులు కావడానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా నేరుగా విద్యార్థులకు 'విజయోస్తు' పేరిట లేఖలు రాసి పంపించడం రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చింది.

చాలా సంతోషంగా ఉంది..

పదో తరగతి ఫలితాల్లో జనగామ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం రావడం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు కృషి చేసిన విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులంద రికీ అభినందనలు. గతేడాది ఫలితాల్లో విద్యార్థులు ఎక్కువగా మ్యాథ్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో ఈసారి అలా జరగకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. చదువులో వెనుకబడిన సీ, డీ కేటగిరీలకు చెందిన విద్యార్థులపై ప్రత్యే దృష్టిపెట్టి వారికి ఆయా సబ్జెక్టు నిపుణులతో రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయించాం. దీంతో ఈసారి జిల్లాలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత సాధించారు. వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా ఉపా ధ్యాయులకు శిక్షణ ఇస్తాం.

–షేక్ రిజ్వాన్ బాషా, జిల్లా కలెక్టర్

సబ్ స్టేషన్ కోసం పేద రైతుల భూములు లాక్కోవద్దు

రాంభోజీగూడెంలో క్షేత్ర పరిశీలన చేపట్టిన జేఎంఐ నాయకులు

దేవరుప్పుల, ఏప్రిల్ 30: సబ్ స్టేషన్ నిర్మాణం కోసం పేద రైతుల భూములను లాక్కోవద్దని జస్టిస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ బాధ్యు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని చిన మడూరు రెవెన్యూ శివారు రాంభోజీగూడెం పరిధి లోని దళితుల భూముల్లో ఏకపక్షంగా 132 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకించారు. జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా(జేఎంఐ) రాష్ట్ర కమిటీకి చెందిన నాయకులు బుధవారం క్షేత్ర పరి శీలన చేపట్టారు. గ్రామానికి చెందిన దళితులు ఈరంటి విజయ్, మేడ సోమనర్సయ్య ఫిర్యాదు మేరకు జేఎంఐ రాష్ట్ర కోకన్వీనర్ కొమ్ముల సురేందర్, ఆర్గనైజర్లు ఐలేశ్, సురేశ్, జిల్లా ఇన్‌చార్జి కన్నారపు పరశురాములు బుధ వారం భూములను పరిశీలించారు. సర్వే నంబర్లు 524, 525, 526, 527లో 43 ఎకరాల భూమిని 2010లో నాటి సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ అసైన్డ్ భూమిని 60 మంది నిరుపేద దళితులకు 18 గుంటల చొప్పున పట్టాలు అందజేశారు. గత సీఎం సీఎం కేసీఆర్ హయాంలో మరో 30 మంది రైతులకు 18 గుంటల చొప్పున పాస్‌బుక్స్ ఇచ్చారు. ఈ భూములకు సాగునీటి వసతి కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల అనుమతి లేకుండా రెవెన్యూ శాఖ ట్రాన్స్‌కోకు బదలాయించేందుకు యత్నిస్తున్నదని నాయకులు తెలిపారు. గ్రామసభ నిర్వ హించకుండా, రైతుల అనుమతి లేకుండా ఈ భూముల్లో సబ్‌స్టేషన్ మంజూరు చేయడం ఎంత వరకు సమంజస మని ప్రశ్నించారు. తహసీల్దార్‌ను పలుమార్లు రైతులు కలిసి తమ భూములను సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇవ్వొద్దని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ రైతుల పొట్టకొట్టి సబ్‌స్టేషన్ నిర్మించాలనే ఆలోచనను విర మించుకోవాలని వారు కోరారు. దీనిపై తాము సీఎం రేవం త్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమ స్యను వివరిస్తామన్నారు.

అంకితభావంతో సేవలందిస్తేనే గుర్తింపు

జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 30 : విధి నిర్వ హణలో అంకితభావంతో సేవలందిస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ అన్నారు. బుధ వారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న చెట్టుపల్లి ఆనందరావు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో మల్లికార్జున్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అన్నింటికంటే గొప్పదన్నారు. మానవ జన్మకు దేవుడు ప్రాణాలు పోస్తే ఆప్రాణాలను కాపాడే వాడు వైద్యుడన్నారు. ఉద్యోగ విర మణ సహజమేనని, కానీ అందించిన సేవలు గుర్తుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ హెచ్ వీరంజనేయులు, సూపరింటెండెంట్ సంధ్య, జనగామ మెడికల్ కళాశాల అసిస్టెం ట్ ప్రొఫెసర్ జనార్దన్, నర్మెట మెడికల్ ఆఫీ సర్ ప్రసన్నకృష్ణ, ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ జ్యోతి, రుబీనా, అజయ్ పాల్గొన్నారు.

శామీర్‌పేటలో పురాతన విగ్రహం

ఉపాధి హామీ పనుల్లో వెలుగులోకి..

పురాతన విగ్రహం

జనగామ రూరల్, ఏప్రిల్ 30 : జనగామ మండలం శామీర్‌పేటలో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో పురాతన విగ్రహం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. శామీర్‌పేటకు చెందిన ఆవునూరి మల్లారెడ్డి వ్యవసాయ బా వి వద్ద బుధవారం ఉపాధి హామీ కూలీలు ప నులు చేస్తుండగా పురాతన కాలం నాటి విగ్రహం బయటపడింది. గడ్డపారతో తవ్వు తున్న క్రమంలో ఏదో శబ్దం రావడంతో పరి శీలించగా విగ్రహం కనిపించడంతో టీఏ అనిల్‌కు కూలీలు వివరించారు. విగ్రహాన్ని శుభ్రపర్చి గ్రామ పంచాయతీ కార్యాలయంలో భద్రపర్చి పురా వస్తు శాఖ అధికారులకు సమాచారం అందించారు. మల్లిఖారునస్వామి, వీరభద్రుడి పోలికలతో విగ్రహం ఉందని పలువురు వివరించారు.

3లోగా ఆన్‌లైన్ దరఖాస్తులను అందించాలి

బచ్చన్నపేట/రఘునాథపల్లి/లింగాలఘనపురం, ఏప్రిల్ 30 : రాజీవ్‌యువ వికాసం పథకం కోసం ఆయా గ్రామాల్లో దరఖాస్తు చేసిన వారి ధరఖాస్తు ఫారాలను ఈ నెల 3వ తేదీ లోపు బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో 1,933 మంది దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో ఆఫీసుకు 1,500 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఇదిలా ఉండగా రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు సంబంధిత పత్రాలను తమ కార్యాలయాల్లో ఈ నెల 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందించాలని రఘునాథపల్లి, లింగాలఘనపురం ఎంపీడీవోలు శ్రీనివాస్, జలేంధర్‌రెడ్డి తెలిపారు.

పోగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 30: పొగాకు సాగు చేసిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ జిల్లా నాయకుడు కావటి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపూ ర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఆరుగాలం కష్టపడి పొగాకు పండిస్తే ప్రభుత్వం పొగాగు కొనుగోళ్లను నిలిపివేయడం సరైంది కాద న్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు కల్పించడం లేదని, కాంటాలు సక్రమంగా జరగడం లేదన్నారు. దీంతో రైతులు నానా ఇబ్బందు లకు గురవుతున్నారని యాదగిరి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల యాదగిరి, పండుగ మల్లేశ్, అంజయ్య, డానియెల్, నాగరాజు, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, దేవసాయం పాల్గొన్నారు.

అనుమతి లేకుండా కందకం తీసిన వారిపై చర్య తీసుకోవాలి

గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా తీసిన కందకం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 30 : గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రాఘవాపూర్ పరిధిలోని ఫాంహౌస్ వరకు కందకం తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మీదికొండ వాసులు డిమాండ్ చేశారు. దీనిపై బుధవారం పంచాయతీ కార్యదర్శి అశోక్‌కు వినతి